# భలేమంచి చౌక బేరము...

## ప్రతాప రవిశంకర్



విజయవాడలో బయల్దేరిన ఎక్స్ ప్రెస్ బస్సు గుంటూరు డిపోకి వచ్చి ఆగింది డ్రయివరూ, కండక్టరూ ఇద్దరూదిగిపోవటంతోకొంత మంది ప్రయాణీకులు కూడా కిందికి దిగారు

రమణారావ్ మాత్రం దిగలేదు అతనికో అలవాటు వుంది పక్కనే ఏదయినా లగేజి వుంటే అతను బస్సాగినప్పుడల్లా కిందకి దిగడు ఎందు-కంటే ఇందుకో కద వుంది ఓసారి ఇలాగే భీమ-

వరంనించి బస్సులో వస్తూ విజయవాడలో బస్సు ఆగగానే దిగివెళ్ళి ఒక స్టాల్‌లో ఓ సినిమా బొమ్మల పత్రిక కొనుక్కొని వచ్చేశాడు వచ్చి చూస్తే ఏముంది? అతడి గుండె జారిపోయింది అతని బ్యాగ్ పెట్టించోట లేదు ఆ బస్సంతా వెతికినా ఎక్కడా దొరకలేదు ఎవడో తీసుకుని దిగిపోయేడు

అప్పటి నుంచీ రమణారావ్ బస్సాగినప్పుడల్లా కిందికి ధిగి షికార్లు కొట్టకూడదని గట్టి నిర్ణయాన్ని తీసుకున్నాడు అప్పుడు కూడా అతని దగ్గర ఓ ఎయిర్ బ్యాగ్ వుంది అందుకే అతను కిటికీ వారగా కూర్చుని బయటకు చూస్తున్నాడు

అలా చూస్తున్నప్పుడే ఓ ముప్పయ్యేళ్ల మనిషొకడు చిన్నగా రమణరావ్ దగ్గరకు వచ్చి ఆగిపోయాడు అతడికేసి చూశాడు రమణరావ్

కొంచెం సన్నగా వున్నాడు సన్నని మీసం- పైకి దువ్విన క్రాపు- మామూలు బట్టలు వేసుకున్నాడు అతడి చేతిలో ఓ కవరు వుంది అందులో బట్టలు వున్నాయి

"సార్ ఫారెన్ పీసులు వున్నాయి ఓసారి చూస్తారా?" అన్నాడతను చిన్నగా- రమణారావుకే వినిపించేలా-

ఫారెన్ పీసులనగానే రమణారావుకు చూడాలనే కోరిక కలిగింది అప్పుడప్పుడు బస్ డిపోల్లో, రైలు స్టేషన్లలో స్మగుల్డ్ వస్తువులను అమ్ముతూ వుంటారనే సంగతి అతడికి తెలుసు

"చూపించు" అన్నాడు

అతడు ఆ కవర్లోనించి రెండు ప్యాంటు పీసులు- ఓసారి కొంచెంగా బయటకు తీసి "ఈ ప్యాంటు పీసులు ఇంగ్లండ్‌వి ఈ శారీ చైనాశిల్కు అన్నాడు

"ఇలా ఇవ్వు చూద్దాం ." అన్నాడు రమణారావ్ మెరిసె కళ్లతో

"అలా ఇవ్వకూడదు సార్ మేము వీటిని ఇక్కడ పబ్లిక్‌గా అమ్మకూడదు ఎవరయినా పట్టుకుంటే ప్రమాదం నేనో మనిషి దగ్గర పని చేస్తున్నాను ఆ మనిషి నాకు డబ్బులు ఇవ్వకుండా ఈ బట్టలు ఇచ్చి అమ్ముకోమన్నాడు అందుకే ఇక్కడకు తీసుకు వచ్చాను ప్రస్తుతం నాకు డబ్బులు అవసరం మీ దగ్గర డబ్బులు వుంటేనే వీటిని చూడండి లేకపోతేవద్దుసార్ అన్నాడు

స్కర్లేపోయే డబ్బుల్లేకుండా నేనెందుకు చూస్తాను ?? నువ్వంత గట్టిగా మాట్లాడితే నేను చూడనులే వెళ్ళు" అన్నాడు రమణారావ్ అతనికి కోపం వచ్చింది

ఈ విషయాన్ని అతను గ్రహించి "కోప్పడకండి-సార్ నా భయం నాది ఇదిగోండి ఈ పీసు చూడండి " అంటూ ఆ కవర్‌లోనించి నీలి రంగులో వున్న ప్యాంటు పీసు తీసి ఇచ్చాడు

రమణారావ్ దాన్ని తీసుకుని చూశాడు బాగానే వుంది అతనలా చూస్తున్నప్పుడు ఆ పక్క సీట్లోనే కూర్చున్న ఒకాయన వొరిగి దాన్ని చూసి ప్యాంటు పీసు మంచిదేనండి ఇందులో మోసం ఏదీ లేదు ఓ పది రోజుల క్రితమే మా అల్లుడికి తీసుకున్నాం పీసు నూట ముప్పయికి ఇచ్చారు మరి ఇతనెంత చెబుతాడో" అన్నాడు

ఇంతకీ రేటెంత? అడిగాడు రమణరావ్

"ప్యాంటు పీసు వంద రూపాయలు శారీ నూట అరవై నిజానికి మీరు బయట వీటిని కొనాలంటే మూడొందల యాభై పైనే అవుతాయి ఇవి ఖరీదైనవి నా అవసరం కొద్దీ తక్కువ ధర చెబుతున్నాను అన్నాడతను

రమణారావ్ కొంచెం ఆలోచనలో పడి పోయాడు అతనికి ఆ రెండు ప్యాంటు పీసులను తీసు కోవాలని వుంది కాని తను తీసుకుని భార్య రాజేశ్వరికి తీసు-కోకపోతే ఆమెక్కోపం వస్తుంది అంతే కాకుండా ఎన్నాళ్లనించో రాజేశ్వరి రోజ్ కలర్ చైనాసిల్క్ చీర కొనమని అడుగుతోంది తను కూడా కొనాలనే అను-కున్నాడు అందుకని ఒక ప్యాంటు పీసు ఆ శారీ తీసు-కుంటే బావుంటుందనుకున్నాడు కాని అతనికి మరో ఇబ్బంది కూడా వచ్చింది అతని పర్సులో రెం-డొందల రూపాయలకు మించి రెండు రూపాయలే వున్నాయి మరి అతను ప్యాంటునూ శారీనిరెండొంద-లకు ఇస్తాడా?

బస్సు దిగిన మనుషులు ఒక్కొక్కరే ఎక్కడానికి వస్తున్నారు మళ్ళీ ఎవరయినా అతనడిగినంత డబ్బులిచ్చి వాటిని తీసుకుంటారేమోనని నువ్వు చెప్పినంత ధర అవి చెయ్యొచ్చు నాకో ప్యాంటు పీసు- ఆ శారీ కావాలి నా దగ్గర రెండొందల రూపాయలకు మించి లేవు నీకు ఇష్టమైతే ఇవ్వు' అన్నాడు

అందుకు అతను "భలేవారు సార్ మీరు అవసరంలో వున్నానుకదాని మరీ తక్కువగా అడుగుతున్నారు ఆ ప్యాంటు పీసు ఇలా ఇవ్వండి అన్నాడు

"తక్కువ అడగడం కాదు నా దగ్గర అంతకు మించి డబ్బులేదు ఆ పైన నీ ఇష్టం అన్నాడు రమణరావ్

అప్పటికే డ్రయివర్ కూడావచ్చి చిన్నగా నడిచి వస్తున్న కండక్టర్ కోసం హారన్ కొడుతున్నాడు స్టార్ట్ చేస్తూ

"సరే కానివ్వండి ఏం చేస్తాం? నా అవసరం నాది" అన్నాడతను

వెంటనే రమణారావు పర్సు తీసి అందులో నించి రెండొందలు తీశాడు

అతను ఆ నీలి రంగు ప్యాంటు పీసును-చైనా సిల్కు శారీని కవర్లో వుంచి రమణరావ్‌కు ఇచ్చేశాడు రమణరావ్అతనికి డబ్బు లిచ్చేశాడు

అప్పటికి కండక్టర్ ఎక్కాడు

బస్సు కదిలింది

ఆ బట్టల కవర్ని గబగబా బ్యాగ్‌లో పెట్టేశాడు రమణరావ్ నలుగురూ వాటిని చూట్టానికి అడుగు-తారేమోనని-

లక్కీగానే కొట్టేశారు దాదాపు నూటయాభై రూపాయల వరకు మీకు లాభం వచ్చినట్టే " అన్నాడు పక్క సీట్లో మనిషి

బస్సు వెళుతోంది

ఇంతకీ అతనికి ఈ బట్టలు ఎలా వచ్చాయం-టారు? అతను చెప్పిన విషయం నిజమే నంటారా?" అని అడిగాడు రమణారావ్ ఆయన్ని

ఏమో నిజమో కాదో మనకు తెలీదు ఏ షాపులోనో కొట్టేసుకొచ్చాడేమో అన్నాడు

వాడెలా తీసుకొస్తే తన కెందుకు? తనకు ఆ బట్టలు చౌకగా వచ్చాయనుకున్నాడు అతను

నర్సరావుపేటలో బస్సు ఆగగానే దిగి రిక్షా ఎక్కి హుషారుగా ఇంటికి వెళ్లాడు అతను వెళ్లేసరికి రాజేశ్వరి అతడికోసమే ఎదురు చూస్తోంది

డియర్ రాజీ ఎన్నాళ్లనించో నువ్వు కోరు-కుంటున్న దాన్ని తీసుకొచ్చాను-.ఏమిటో తెలుసుకో" అన్నాడు అతను కొంటెగా చూస్తూ-

ఏమిటి? అన్నదిఆలోచిస్తూ

కనుక్కో నీకేతెలుస్తుంది

ఆ గుర్తొచ్చింది చైనా సిల్కు శారీ అవునా?" అన్నది

అవును అంతే కాదు నేనో పారెన్ ప్యాంటు పీసుకూడా తీసుకున్నాను అంటూ ముందుగా తన నీలి రంగు ప్యాంటును కవర్లో నించి బయటకు తీశాడు

బావుందండీ కలరు మీకు బాగా సరిపోతుంది ముందు శారీ బయటకు తీయండి అన్నదిఆత్రంగా

తీస్తాను ముందుగానువ్వు నాకో ముద్దివ్వాలి" అన్నాడు చిలిపిగా-

ఒకటి కాదు రెండిస్తాను అంటూ అప్పటి కప్పుడు రెండు ముద్దులు ఇచ్చేసి అతడి చేతిలో-నించికవరు లాక్కొని అందులో నించి చైనా సిల్కు శారీని బయటకు తీసి అబ్బ రోజ్ కలర్‌శారీ అద్భుతంగావుంది అంటూ ఆత్రంగా మడతలు విప్పదీసింది పూర్తిగా చూట్టానికి

అలా విప్పదీసి కెవ్వుమన్నది రాజేశ్వరి

లోపలి మడతల్లోచీరంతా నజ్జు నజ్జుగా చినిగి పోయి వుంది అన్నీ చిల్లులే అదీపూర్తిగాలేదు నాలుగు ముక్కలు వున్నాయి

రమణారావ్ బిగుసుకు పోయాడు దాన్ని చూసి

గబ గబా తన చేతిలో వున్న ప్యాంటు పీసు మడతలు కూడా వూడ దీశాడు దానికీ మధ్యలో పెద్ద చిల్లు వుంది దాని పక్కనే ఏవో నల్లటి మరకలు కూడా వున్నాయి అప్పుడు అతనూ కెవ్వుమన్నాడు

బార్యా బర్తలిద్దరూ ఆ షాక్ నించి తేరుకోటానికి చాలా టైము తీసుకుంది ఆ తర్వాత రాజేశ్వరి ఆ చైనా సిల్కు శారీని రమణారావ్ మొహాన విసిరి-కొట్టి, అక్కడ నించి వెళ్లి పోయింది జరిగిన కధ తెలిక- ☐